24.01.2023
అమరావతి

డా. వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ
...పశువులకుఅంబులెన్స్ సేవలు మరింత విస్తృతం
రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ. 240.69 కోట్ల వ్యయంతో మొత్తం 340 పశువుల అంబులెన్స్‌ల ఏర్పాటు

ఇప్పటికే మొదటి దశలో రూ. 129.07 కోట్ల వ్యయంతో 175 పశువుల అంబులెన్స్‌ల ద్వారా 1,81,791 పశువులను ప్రాణాపాయం నుంచి రక్షించి 1,26,559 మంది పశుపోషకులకు లబ్ధి

నేడు (25.01.2023) రెండవ దశలో రూ. 112.62 కోట్ల వ్యయంతో మరో 165 వాహనాలను సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించనున్న సీఎం శ్రీ వైఎస్ జగన్

మనుషుల ఆరోగ్యానికే కాదు పశువుల ఆరోగ్యానికి సైతం భద్రత, భరోసా కల్పిస్తూ పాడి రైతులకు, పశు పెంపకందార్లకు మేలు చేసేలా విప్లవాత్మక కార్యక్రమాలు అమలు చేస్తున్న శ్రీ వైఎస్ జగన్ ప్రభుత్వం

ప్రతి పశువుల అంబులెన్స్‌లో...

ఒక పశు వైద్యుడు, వెటర్నరీ డిప్లొమా చేసిన సహాయకుడు, డ్రైవర్ కమ్ అటెండర్
20 రకాల పేడ సంబంధిత పరీక్షలు, 15 రకాల రక్తపరీక్షలు చేసేందుకు వీలుగా మైక్రోస్కోప్‌తో కూడిన చిన్న ప్రయోగశాల, అన్ని రకాల వ్యాక్సిన్లు, మందులతో పాటు పశువును వాహనంలోకి ఎక్కించేందుకు హైడ్రాలిక్ సౌకర్యం ఉండేలా ఏర్పాటు
ప్రాథమిక వైద్య సేవలతో పాటు (పశువులు, మేకలు, గొర్రెలు, పెంపుడు జంతువులకు మైనర్ సర్జరీలు చేసేందుకు వీలుగా వాహనాల రూపకల్పన
అవసరమైతే హైడ్రాలిక్ లిఫ్ట్ సౌకర్యంతో పశువును వాహనంలోకి ఎక్కించి శస్త్రచికిత్సను సైతం చేసే సౌలభ్యం
అవసరమైన పరిస్థితులలో దగ్గరలోని ఏరియా పశువైద్యశాలకు లేదా వెటర్నరీ పాలిక్లీనిక్‌లకు పశువులను తరలించి (సరైన వైద్యం అందించి ప్రాణాపాయం నుండి రక్షించడం జరుగుతుంది
వైద్యం అందించిన పిమ్మట మరలా ఆ పశువును పాడి రైతు, గొర్రెల, మేకల పెంపకందార్ల ఇంటికి ఉచితంగా చేర్చడం జరుగుతుంది

మూగజీవాలు తీవ్ర అనారోగ్యానికి గురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1962 కు ఫోన్ చేసి రైతు పేరు, గ్రామం, మండలం, పశువు అనారోగ్య సమస్య వివరించిన వెంటనే సంబంధిత రైతు భరోసా కేంద్రానికి సమాచారం చేరుతుంది. ఆ వెంటనే పశువుల అంబులెన్స్‌లు పశువు ఉన్న ప్రాంతానికి వెళ్ళి వైద్యసేవలు అందిస్తాయి.

108 అంబులెన్స్ సేవల తరహాలోనే పశువుల అంబులెన్స్ సేవలు
దేశంలోనే ఎక్కడాలేని విధంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కనీసం రెండు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన డాక్టర్ వైఎస్సార్ సంచార పశు వైద్యశాల (పశువుల అంబులెన్స్) వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రభుత్వం
మారుమూల ప్రాంతాల్లో సైతం రైతులకు ఖచ్చితమైన, నాణ్యమైన పశు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిన శ్రీ వైఎస్ జగన్ ప్రభుత్వం

రెండు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ విజయవాడ, పులివెందులలో...జిల్లా పశువైద్యశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి.
రూ. 110 కోట్ల వ్యయంతో రాష్ట్రంలో నూతన పశు వైద్యశాలల నిర్మాణం, ల్యాబ్‌లు, మౌలిక వసతుల అభివృద్ధి.